క్లుప్తంగా

నేడు తలకొండపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

తలకొండపనల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని సూపరింటెండెంట్ శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగాయిపల్లి తండాలో బీటీరోడ్డు నిర్మాణ పనులు, చుక్కాపూర్‌లో పంచాయతీ భవనం, బీటీరోడ్డు పనులు, చెన్నారంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, ఆమనగల్లు మండలం విఠాయిపల్లి నుంచి చెన్నారం మీదుగా కడ్తాల్ మండలం బాలాజీనగర్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శంకుస్థాపన చేయనున్నారని, అనంతరం సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వైకుంఠధామాలను ప్రారంభించనున్నారని తెలిపారు. అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మృతి


వెంకట్‌రెడ్డి (ఫైల్)

ఇబ్రహీంపట్నం: ఉప్పరిగూడ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ బూడిద వెంకట్‌రెడ్డి(90) అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. వెంకట్‌రెడ్డి పార్థీవదేహానికి ఆదివారం వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు నివాళి అర్పించారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు క్యామ మల్లేష్, కొత్తకుర్మ సత్తయ్య, ఆకుల యాదగిరి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొరెడ్డి అర్జున్‌రెడ్డితో పాటు పలువురు సానుభూతి తెలియజేశారు. కాగా ఆయనకు భార్య, ముగ్గురు కుమారులున్నారు. అందులో ఒక కుమారుడు బూడిద రాంరెడ్డి ఉప్పరిగూడ సర్పంచ్‌గా, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా, మరో కుమారుడు నందారెడ్డి రాష్ట్ర లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వెంకట్‌రెడ్డి అంత్యక్రియలను సాహెబ్‌నగర్ శ్మశానవాటికలో నిర్వహించారు.

రెడ్డిబంధు పథకం అమలు చేయండి

యాచారం: రెడ్డిబంధు పథకాన్ని అమలు చేసి రెడ్డి కులాల్లోని నిరుపేదలను ఆదుకోవాలని రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో ఆదివారం ఆ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. రెడ్డిబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలి, ప్రతి నిరుపేద రెడ్డి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గడ్డమల్లయ్యగూడ గ్రామ రెడ్డి సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతపల్లి రవిచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కత్తిరెడ్డి పాండురంగారెడ్డి, గుండ్లపల్లి శ్రీనువాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకట్రామ్‌రెడ్డి, కోశాధికారిగా చింతపల్లి రామలింగారెడ్డి, సలహాదారుడిగా గ్రామ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. మరో15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పీర్ల ఉత్సవాలకు విరాళం అందజేత

తలకొండపల్లి: పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ప్రముఖ సంఘ సంస్కర్త నారెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మన కట్టుబొట్టు, ధరించే దుస్తులు, వేషాధారణ, భాష, యాస, మాటతీరును పండుగలు గుర్తుకు తెస్తాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని జూలపల్లిలో ఇంద్రకంటి సోదరులు శనివారం రాత్రి కొత్త పీర్ల పండుగ ఉత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో నారెడ్డి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాలను ఉత్సాహభరితంగా జరుపుకునేందుకు, మజీద్ నిర్మాణం కోసం ఇంద్రకంటి సోదరులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఐకమత్యంతో కలిసి ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవటం అభినందనీమన్నారు. పీర్లను దట్టీలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ


క్రీడాకారులతో సీఐలు కాశీవిశ్వనాథ్, సైదులు

మంచాల: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచాల సీఐ కాశీవిశ్వనాథ్ అన్నారు. మంచాల మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌లో మండల వ్యాప్తంగా 36 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం సీఐ సైదులు, హైకోర్టు అడ్వకేట్ వేణుగోపాల్, మంచాల ఎస్సై రవినాయక్, ఏఎస్ఐ సతీష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో వసతి గృహాలు

- చాలీచాలని గదులు, బెడ్ల కొరతతో విద్యార్థుల అవస్థలు
- కంపు కొడుతున్న మరుగుదొడ్లు, మూత్రశాలలు
- ఆరుబయటే స్నానం, భోజనం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


కడ్తాల్: మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆరుబయట స్నానం చేస్తున్న విద్యార్థులు


ఆమనగల్లు: ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థులు

సాక్షి విజిట్

కడ్తాల్: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాల, మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు అరకొర వసతుల మధ్య విద్యనభ్యసిస్తున్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుండగా.. 200 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో తరగతిగదుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. త్వరగా నూతన భవన నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో 290 మంది వరకు విద్యార్థులు ఉండగా.. వారికి నేటికీ పరుపులు అందలేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అదే విధంగా మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 350 పై చిలుకు విద్యార్థులు ఉండటంతో తరగతి చాలకపోవడంతో స్టాఫ్‌కు కేటాయించిన గదుల్లో 4, 5 తరగతులకు చెందిన విద్యార్థులు వసతి పొందుతున్నారు. వారికి ఎలాంటి బెడ్ సౌకర్యం లేకపోవడంతో నేలపైనే పడుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూమ్స్ లేకపోవడంతో ఆరుబయట స్నానాలు చేయాల్సిన పరిస్థితి.

మూతపడిన హాస్టల్..

యాచారం: నాడు ఎంతో మంది పేద విద్యార్థులకు సరస్వతీ నిలయంగా నిలిచిన నక్కర్తమేడిపల్లి ఎస్సీ బాలుర వసతి గృహం నేడు మూత పడింది. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టకపోవడంతో మూత పడిన ఎస్సీ వసతి గృహం మళ్లీ పునః ప్రారంభమయ్యే అవకాశం కనిపించడం లేదు. నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు, ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల నుంచి వేలాది మంది పేద విద్యార్థులు విద్యనభ్యసించారు. ఇంతంటి పేరు గల వసతి గృహం నేడు నామరూపాలు లేకపోవడంతో పాటు ప్రస్తుతం వసతి గృహ భవనం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. గ్రామస్తులు పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి మూతపడిన వసతి గృహాన్ని మళ్లీ తెరిపించేలా కృషిచేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయింది.

టాయ్‌లెట్లకు డోర్లు లేవు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలోని టాయ్‌లెట్లకు డోర్లు లేవు. హాస్టల్‌లో 4 నుంచి 10వ తరగతి వరకు 51 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఇప్పటివరకు దుప్పట్లు పంపిణీ చేయలేదు. దుస్తులు కొందరికి మాత్రమే ఇచ్చారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారు. వాటర్ ఫిల్టర్ ఇటీవలనే చెడిపోయిందని విద్యార్థులు తెలిపారు. అలాగే కేజీబీవీలో 220 మంది విద్యార్థినులు చదువుతున్నారు. యూనిఫామ్స్, నోట్‌పుస్తకాలను అందజేశారు. నాణ్యమైనభోజనాన్ని అందిస్తున్నారు.

మంచాల మండలంలో..

మంచాల: సర్కార్ హాస్టళ్లలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. హాస్టల్‌లో లైట్లు, ఫ్యాన్లు సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. మంచాల మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌లో లైట్లు సక్రమంగా లేకపోవడంతో రాత్రిపూట బాలికలు మరుగుదొడ్లకు వెళ్లడానికి భయపడుతున్నారు. అదే విధంగా ఇప్పటివరకు వారికి దుస్తులు కూడా ఇవ్వలేదు. ఆరుట్ల ఎస్సీ బాలుర హాస్టల్‌లో కిటికీలకు తలుపులు సక్రమంగా లేకపోవడంతో దోమలు వస్తున్నాయి. 4వ గదిలో పదిహేను రోజులుగా కరెంట్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.

తాగునీటికి ఇబ్బంది..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం కావడంతో వసతిగృహంలో సగం మంది విద్యార్థులు మాత్రమే కనిపించారు. ఎస్సీ విద్యార్థులు రాకపోవడంతో ఎస్టీ, బీసీ విద్యార్థులను కూడా హాస్టల్‌లో చేర్చుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న భవనం విద్యార్థులకు అనుకూలంగా ఉంది. విద్యార్థులకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు ఉన్నాయి. విద్యార్థులకు వేడినీటి సౌకర్యం కోసం సోలార్ హీటర్ బిగించినప్పటికీ ప్రస్తుతం పనిచేయడం లేదు. గతంలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఆర్‌ఓ ప్లాంట్ ఉండగా అది చెడిపోవడంతో ప్రస్తుతం తాగునీటిని కొనుగోలు చేస్తున్నారు. సకాలంలో నీరు రాకపోవడంతో బోరు వద్దే నీటిని పట్టుకుని తాగుతున్నారు.

పాములు వస్తున్నాయి



హాస్టల్ చుట్టూ పిచ్చి చెట్లు విపరీతంగా పెరిగాయి. కిటికీలకు తలుపులు లేకపోవడంతో పాములు వస్తున్నాయి. ఇప్పటివరకు రెండు పాములు వచ్చాయి. వెంటనే పిచ్చి చెట్లను తొలగించడంతో పాటు కిటకీలకు తలుపులు బిగించాలి.

– నితిన్, 6వ తరగతి, ఆరుట్ల, ఎస్సీ బాలుర హాస్టల్

గదుల్లో ఫ్యాన్లు లేవు



హాస్టల్‌లోని 2, 9వ గదుల్లో ఫ్యాన్లు లేవు. మరుగుదొడ్ల వద్ద లైట్లు లేకపోవడంతో రాత్రిపూట వెళ్లడం కష్టంగా ఉంది. పూర్తిస్థాయిలో లైట్లు ఏర్పాటు చేయాలి. తరగతి గదుల్లో ఫ్యాన్లు బిగించాలి.

– శ్రీలక్ష్మి, 10వ తరగతి, బీసీ బాలికల హాస్టల్, మంచాల

ఆర్‌ఓ ప్లాంట్ పాడయ్యింది



హాస్టల్‌లోని ఆర్‌ఓ ప్లాంటుకు మరమ్మతులు చేసి తాగు నీటిని అందించాలి. అలాగే వేడినీటి కోసం ఏర్పాటు చేసిన సోలార్ హీటర్‌లను కూడా బాగుచేయాలి. వెంటనే నోటు పుస్తకాలు అందించాలి.

– విజయ్, 10వ తరగతి విద్యార్థి, ఆమనగల్లు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని పాతకోట తండాకు చెందిన ప్రశాంతికి రూ.30,500, చీపునుంతలకు చెందిన మల్లయ్యకు రూ.13,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లతిత, గౌడసంఘం తాలూకా కన్వీనర్ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టుకు బియ్యం అందజేత

కడ్తాల్: మండల పరిధిలో విశేష సేవలందిస్తున్న జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టుకు చల్లంపల్లి గ్రామానికి చెందిన రాములు, మండల కేంద్రానికి చెందిన మహేశ్ ఆదివారం 5 క్వింటాళ్ల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఎంపీటీసీ ప్రియా రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవ్యానాయక్, పాండు, శ్రీను, అంజి, కృష్ణ, శంకర్, రాజు, జైపాల్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

వాస్కులర్ సర్జరీపై అవగాహన ర్యాలీ

యాచారం: మండల పరిధిలోని మాల్ కేంద్రంలో ఆదివారం కేర్, పీపుల్స్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో వాస్కులర్ సర్జరీపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. వాస్కులర్ సర్జన్ డాక్టర్ నిషాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాల్ కేంద్రంలో దాదాపు 5 కిలోమీటర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిషాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు ఎవరికైనా ప్రమాదం జరిగినా, డయాబెటిస్ అధికమై కాళ్లు తీసివేయడం జరుగుతుంది. అలా చేయకుండా వాస్కులర్ సర్జన్ దగ్గరకు వెళ్లినట్లయితే కాళ్లు తీసేయకుండా కాపాడుకోవచ్చని అన్నారు. వాస్కులర్ సర్జరీపై ప్రజల్లో పూర్తి అవగాహన కోసమే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నల్లవెల్లి సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ప్రత్యేక పూజలు

తుర్కయంజాల్: బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని సిసర్జీ హోమ్స్‌లో బోనాల పండుగను పురస్కరించుకుని ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కొత్తకుర్మ శివ కుమార్, స్థానిక నాయకులు అర్జున్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన


కడ్తాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న గౌడసంఘం నాయకులు

గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్

కడ్తాల్: గౌడ కులస్తులందరూ ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులను సాధించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ అన్నారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి.. కందుకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ, గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఐక్యతతో పనిచేయాలని కోరారు. ఐక్యతతోనే హక్కులను సాధించుకుందామన్నారు. గౌడసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, తిరుపతి, రాములుగౌడ్, సుమన్‌గౌడ్, యాదయ్యగౌడ్, లింగం గౌడ్, శేఖర్‌గౌడ్, జంగయ్యగౌడ్, యాదయ్యగౌడ్, వినోద్‌గౌడ్, నరేశ్, సుధాకర్‌గౌడ్, నారాయణగౌడ్, శ్రీరాములుగౌడ్, రమేశ్‌గౌడ్, అనిల్, జగదీశ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇబ్రహీంపట్నం: ఎల్మినేడు సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌రావు ఆదివరా ఒక ప్రకటనలో తెలిపారు. కప్పాడ్, ఎల్మినేడు ఫీడర్లపై గల విద్యుత్ తీగలను తాకే చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరాఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండల్లి: మండల పరిధిలోని లింగరావుపల్లికి చెందిన వరలక్ష్మి నీట్ (లాంగ్‌టర్మ్ కోచింగ్)లో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే 2వ ర్యాంక్ సాధించింది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో పై చదువులు చదువడం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మండల కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్ సహకారంతో జెడ్పీటీసీని కలిసి తన పరిస్థితి వివరించింది. జెడ్పీటీసీ వెంకటేష్.. వరలక్ష్మి చదువు కోసం అయ్యే ఖర్చును ట్రస్టు ద్వారా భరిస్తానని భరోసా పలికారు. ఆదివారం హైదరాబాద్ ఈ మేరకు ఎస్‌వీ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో వరలక్ష్మికి రూ.25,000 చెక్కును సింగిల్‌విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఇమ్రాన్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, రవి, లింగంయాదవ్, సాయినాయక్, రాజ్‌కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన మల్లయ్య (70) అనారోగ్యానికి గురై ఆదివారం మృతిచెందాడు. బీఆర్ఎస్ సీనియర్ నేత రేణురెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య మృతుడి కుటంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. తదుపరి వ్యక్తిగతంగా రేణురెడ్డి రూ.3000, చంద్రశేఖర్‌రెడ్డి రూ.2500, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య రూ. 2000 ఆర్థిక సహాయన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాగాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు గద్దర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద గద్దర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు జంగయ్య, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు శివలింగం, శ్రీను, యాదయ్య, మహేశ్, హఫీజ్, ప్రసాద్, మల్లేశ్‌నాయక్, పరమేశ్, పురుషోత్తం, శంకర్, బీమయ్య, కిరణ్ తదితరులు ఉన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: మండల కేంద్రంలో ప్రజాగాయకుడు గద్దర్ చిత్రపటానికి ఆదివారం డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు రాంచందర్‌నాయక్, లక్ష్మన్‌నాయక్, ఆంజనేయులు, మల్లేశ్‌గౌడ్, శ్రీశైలం, యాదయ్య, జగన్, నరేందర్, రాజేశ్ ఉన్నారు.

పడకల్‌లో..

తలకొండపల్లి: మండల పరిధిలోని పడకల్‌లో సీపీఎం, ఓయూ, ఎస్ఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఓయూ ఎస్ఎస్‌యూ నాయకులు సతీష్, సీపీఎం జిల్లా నాయకులు పెంటయ్య, తిరుపతి, శ్రీనివాసులు, రామస్వామి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లు: గద్దర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

తలకొండపల్లి: ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత డేవిడ్ నివాళి అర్పించారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ప్రజాసంఘాలు, కార్మిక, కర్షక,రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు.. దామోదర్, చెన్నయ్య, శివ, వెంకటయ్య, చంద్రయ్య, కృష్ణయ్య, దశరథం, శ్రీను, బాలకృష్ణ, శేఖర్, రేణురెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

కాంగ్రెస్ సీనియర్ నేత రాఘవేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: కాంగ్రెస్‌పార్టీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్, దిల్వార్‌ఖాన్ పల్లి, నర్సంపల్లి, చౌటకుంటతండా, చెట్లగుట్టతండాలో ఆదివారం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాలలో మృతిచెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగతంగా ఆర్థికసాయం అందించారు. అలాగే వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురికి ఆర్థికసాయం అందించారు. చౌటకుంటతండాలో ఆర్‌ఓ ప్లాంటు ఏర్పాటుకు, హనుమాన్ గుడి నిర్మాణానికి సహకరిస్తామని రాఘవేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదయ్య, శ్రీను, దశపతిగౌడ్, మల్లేశ్‌గౌడ్, చంద్రయ్య, భూపేశ్, గోవర్ధన్, కిరణ్, మంగయ్య, యాదయ్య, రంగయ్య, జంగయ్య, వెంకటయ్య, చందు, గోవర్ధన్, కేస్లీ, అనూజ, చందునాయక్, రవినాయక్, సురేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ బాటలో నడుద్దాం


ఆమనగల్లు: జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు నిరంజన్, రామకృష్ణ, వెంకటయ్య, సాయిలు, వెంకటేశ్, రమేశ్‌నాయక్, భాస్కర్, బీమయ్య, కిరణ్, అఫ్సర్, ఆనంద్, రాములు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి..

కడ్తాల్: మండల కేంద్రంలో వివేకానంద యువజన సంఘం,యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ దశరథ్‌నాయక్,ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘాల అధ్యక్షుడు రాఘవేందర్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మాధవులు, సత్యం, శ్రీను, భాను, చందు, సేవ్యా, అంజి, మహేశ్, నర్సింహ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ఇబ్రహీంపట్నం: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్ జయంతిని పురస్కరించుకోని ఆదివారం ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. నాయకులు రాజు, రాజ్‌కుమార్, బుగ్గరాములు, భరత్‌రెడ్డి, మహేశ్, విరేశ్, వినయ్‌రెడ్డి, మహేందర్, గణేశ్, కరుణాకర్, సురేష్‌లు పాల్గొన్నారు.

45 ఏళ్లుగా చెదరని స్నేహం


కేక్ కట్ చేస్తున్న స్నేహితులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (అప్పట్లో జూనియర్ కళాశాలతో కలిసి ఉండేది) 1983–84 సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు. వివిధ వృత్తుల్లో స్థిరపడి ఇతర ప్రాంతాల్లో ఉంటూ పలువురు తాత, అమ్మమ్మ, నాయనమ్మలైనా ఆనాటి స్నేహబంధాన్ని వదిలిపెట్టలేదు. పదవతరగతి తోటి బాల్య మిత్రులందరినీ ఒసారి చూడాలని 2015లో ఒకే వేదికపైకి మొదటిసారిగా వచ్చారు. అప్పటి నుంచి ఫ్రెండ్‌షిప్ డే, మహిళా దినోత్సవ వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ స్నేహితులందరూ కలుసుకుంటున్నారు. ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేను పురస్కరించుకోని వారంతా కలుసుకోని వేడుకలు జరుపుకున్నారు. రోజంతా ఆడుతూ పాడుతూ గడిపారు. ఒకరికొకరు కష్టకాలంలో అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, వసుంధర, రేణక, సుజాత, శోభ, గ్లోరి, వీరమణి, సునీత, అన్నపూర్ణ, కేవీ రమేష్‌రాజు, ప్రకాశ్, శ్యాం, నాగభూషణం, చండీశ్వర్, దూదియానాయక్, సువర్ణ, లింగమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రదీప్‌కుమార్‌కు ఘన సన్మానం

పవర్, వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను, బంగారు పథకాన్ని సాధించిన పి.ప్రదీప్‌కుమార్‌ను ఇబ్రహీంపట్నం ఫ్రెండ్స్ అసోసియేషన్‌తోపాటు చిన్ననాటి స్నేహితులు ఆదివారం ఘనంగా సన్మానించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసరుగా ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రదీప్‌కుమార్ విధులను నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 365.5 కిలోల బరువును ఎత్తిన ప్రదీప్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించగా.. గత మే నెలలో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 110 కిలోల బరువును ఎత్తి సిల్వర్ మెడల్‌ను సాధించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలిచి ఇబ్రహీంపట్నంకు మంచి పేరు తీసుకొస్తున్న ప్రదీప్‌కుమార్‌ను అయన సతీమణి గ్లోరీని ఫ్రెండ్‌షిప్ డేను పురస్కరించుకోని స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ రమేష్‌రాజు ఆధ్వర్యంలో సన్మానించారు. పలువురు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


యాచారం: నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాల 1991-92 బ్యాచ్ విద్యార్థులు


ఆమనగల్లు: నలంద విద్యాలయం 1997-98 బ్యాచ్ విద్యార్థులు

యాచారం: స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నక్కర్తమేడిపల్లి, గునుగల్ ఉన్నత పాఠశాలల పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 1991–92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సమ్మేళనం కాగా, గునుగల్ ఉన్నత పాఠశాలకు చెందిన 1987–88 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గడ్డమల్లయ్యగూడ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. తాము చదివిన పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని తీర్మాణం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మధుకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కాశమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని నలంద విద్యాలయంలో 1997–98లో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా 25 ఏళ్ల తర్వాత ఆదివారం స్థానిక పట్టణంలోని భవానీ గార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరినొకరి పలకరించుకుని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆటపాటలతో రోజంతా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుమన్, రాఘవేందర్, వెంకటేశ్, రామకృష్ణారెడ్డి, హమీద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.